01ATP07F_01ATP07F.qxd 07-06-2024 PM 11:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 08 జూన్ 2024 పేజీలు : 04

# ఢిల్లీలో కాబోయే సీఎం చంద్రబాబును కలిసిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని





చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 7 ప్రభాతవార్త**

ఎన్డీఏ కూటమి మీటింగ్‌కు హా జరై.. టిడిపి అధినేత ఆంధ్రప్ర దేశ్‌కు కాబో యే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడును ఢిల్లీలో మర్యా ద పూర్వకంగా కలి శారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. ఈ సం దర్భంగా పలు తాజా రాజకీయ విశేషాలు వారు చర్చించుకున్నారు. అఖండి మెజార్టీతో గెలిచిన సురేంద్రబాబును నారా చంద్రబాబునాయుడు అభినంది ంచారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు అంత చాలా చక్కగా పని చేశార న్నారు. సురేంద్రబాబుతోపాటు, ఆయన తనయుడు అమిలినేని యశ్వం త్ చౌదరి, టిడిపి నాయకులు రాజగో పాల్ కూడా చంద్రబా బును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబుతో పాటు మాజీ ఎంపి గల్లా జయదే వ్‌ను కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రబాబు, సురేంద్రబాబు ఇరువురు కూడా అద్భు తమైన మెజార్టీతో గెలిచారు. రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అవ్వటం, కళ్యాణదుర్గానికి సురేంద్రబాబు ఎమ్మెల్యే అవటం.. అభివృద్ధికి నాంది అంటూ ప్రజానీకం అభిప్రాయ పడుతున్నారు.

# ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్న ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె పార్థసారథి



పవన్ కళ్యాణ్‌తో అంబికా లక్ష్మినారాయణ



అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారథి

**అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్డీయే కూటమిలో భాగంగా కొత్తగా ఎన్నికైన శుక్రవారం జరిగిన ఉమ్మడి ఎంపిల సమావేశంలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, హిందూపురంఎంపి బికె.పార్థసారథిలు పాల్గొన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ మూడవ సారి ప్రధానమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, పార్థసారథిలు నరేంద్రమోదీని కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. పాత పార్లమెంట్ భవన్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్న మోదీకి మద్దతు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంకు ముందు గల్లా జయదేవ్ నివాసంలో తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్థులతో చంద్రబాబునాయుడు సమావేశం అయ్యారు. కొత్తగా ఎన్నికైన ఎంపిలందరికీ చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# వెయ్యి మంది 'నోట'.! ఎవరూ నచ్చలేదన్న మాట.!

**తాడిపత్రి, జూన్7, ప్రభాతవార్త**

గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల సమరంలో కొందరు ఓటర్లు విలక్షణమైన భావప్రకటనకు దారితీశారు. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులెవరూ నచ్చకపోతే..వారికి ఓటేయడం ఇష్టం లేకపోతే 'నోటా' మీట నొక్కి పై వారెవరూ కాదు అనే సంకేతాలను పంపే అధికారం ఈసీ కల్పించింది. దీనిని వినియోగిం చుకునేందుకు పలువురు మొగ్గు చూపారు. తాజా సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఒక పురపాలక సంఘం ఓటర్ల మద్దతు కోరుతూ 18 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. నియోజకవర్గం పరిధిలో వెయ్యి మంది 'నోటా'కు ఓటేయగా వీరిలో 983 మంది ఈవీఎంల ద్వారా, 17 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేశారు. నోటా కంటే 15 మంది అభ్యర్థులకు తక్కువ ఓట్లు పోలయ్యాయి. బీఎస్పీ అభ్యర్థి గండికోట నాగసుబ్బరాయుడికి 420, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి ధాకరాజుకు 153 ఓట్లు, ఆంధ్ర రాష్ట్ర ప్రజాసమితి పార్టీ అభ్యర్థి నల్లాని రమేష్ నాయుడుకు 784 ఓట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి నీలకంఠాచారికి 130 ఓట్లు, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి మహబూబ్ బాషాకు 75 ఓట్లు, జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ అభ్యర్థి నీలూరి రుషింగప్పకు 105 ఓట్లు, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థి వీర నాగరాజుకు 132 ఓట్లు, రాష్ట్రీయ సమాజ్‌దళ్ పార్టీ అభ్యర్థి సిద్దవటం సాయిరామ్‌రెడ్డికి 98 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థులు ఆకుల నాగరాజుకు 115, కంబగిరి రాముడుకు 138, చంద్ర ఓబుళరెడ్డికి

107, పెద్దిరెడ్డికి 243, రామబయపరెడ్డికి 636, రామినేని రామమోహన్‌కు 752, పరిమి సోమశేఖర్ నాయుడుకు 383 ఓట్లు వంతున పోలయ్యాయి. ఈ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుజ్జల నాగిరెడ్డికి(2,628) కూడా డిపాజిట్లు గల్లంతయ్యాయి. వీరితో పాటు ప్రధాన పార్టీల అభ్యర్థులు కూడా నచ్చలేదని 1,000 మంది తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా ప్రకటించారు.

# చంద్రబాబు, నారాలోకేష్‌లకు శుభాకాంక్షలు తెలిపిన బండారు శ్రావణిశ్రీ



చంద్రబాబుకు పూల బొకేను అందిస్తున్న బండారు శ్రావణిశ్రీ



నారా లోకేష్‌కు పూల బొకేను అందిస్తున్న బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త**

టిడిపి అధినేత, కాబోయే రాష్ట్ర ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను ఉండవల్లిలోని వారి నివాసంలో శింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిసి పూల బొకేను అందించి శుభాకా ంక్షలు తెలిపారు. ఆమె వెంట ఆమె సోదరి కిన్నెర శ్రీ పాల్గొన్నారు.

# రైతులకు విత్తన వేరుశనగను పంపిణీ చేయండి

- వ్యవసాయ అధికారులకు పల్లె సింధూరరెడ్డి సూచన

**పుట్టపర్తి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త**

ఈ ఏడాది తొలకరి వర్షాలు సకాలంలో కురిసాయని తిత్తన సాగుకు ఇది మంచి సమయమని ప్రతి రైతుకు సకాలంలో పంటలు సాగు చేయడానికి రైతన్నలకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆమె శుక్రవారం వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడిన పలు విషయాలను తెలియజేశారు.నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను అర్హులైన రైతులందరికీ సరఫరా చేయాలని పుట్టపర్తి నియోజకవర్గంలో రైతులకు పంపిణీ చేస్తున్న విత్తన వేరుశనగ కాయల సరఫరా పై విజయవాడ నుండి వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు విత్తన కాయల సరఫరా పై నూతన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తవగా 19045 క్వింటాళ్ల విత్తన వేరుశనగ కాయలు కేటాయించినట్లు తెలిపారు.ఇందులో అమడగూరు మండలానికి 3864 క్వింటాళ్ల,ఓడి చెరువు మండలానికి 5086 క్వింటాళ్లు,బుక్కపట్నం మండలానికి 1483 క్వింటాళ్లు,కొత్తచెరువు మండలానికి 1576,పుట్టపర్తి మండలానికి 1776 క్వింటాళ్లు,కేటాయింపు చేసినట్లు తెలిపారు.అదే విధంగా ఓడిచెరువు మండలంలోని తంగేడు కుంట పంచాయితీలోని శోత్రియం భూముల రైతులకు అదనంగా 690 క్వింటాళ్లు విత్తన వేరుశనగ కాయలు కేటాయింపు చేసినట్లు వెల్లడించారు.ఈ శోత్రియం భూములు కలిగిన రైతులు ఇప్పటికే పట్టాదార్ పాసుపుస్తకం కలిగి ఉండి వ్యవసాయ ప్రభుత్వ యాప్ లో ఆర్బీకే కేంద్రాల్లో ఇప్పటికే విత్తన కాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ విత్తన వేరుశనగకాయలు ఇప్పటికే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇంకా పట్టాదార్ పాస్ పుస్తకం లేని రైతులకు ఆఫ్‌లైన్ ద్వారా అధికారులు నమోదు చేసుకొని రైతులందరికీ విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి భరోసా ఇచ్చారు.విత్తన కాయలు లేవని రైతులెవరూ అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి అందించే భాద్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆమె పేర్కొన్నారు.ప్రతిరైతు సకాలంలో పంటలు సాగు చేసుకొనేలా సిద్ధం కావాలని ఎమెల్యే పల్లె సింధూరరెడ్డి రైతాంగానికి పిలుపునిచ్చారు.

# రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలి

- వ్యవసాయశాఖ సిబ్బంది, శాస్త్ర వేత్తలు సమన్వయంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 7 ప్రభాతవార్త**

రైతునశ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలని వ్యవపసాయశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాయతీపై అంతర పంటల విత్తనాలు పంపిణీకి సంబంధించి జిల్లా వ్యవసాయఅధికారి, వ్యవసాయశాస్త్రవేత్తలు, డివిజన్ స్థాయి, మండల స్థాయి వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ పంపిణీకి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉన్నాయా అని క్షేత్రస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వేరుశనగతో పాటు అంతర్ పంటలు కూడా సాగు చేస్తారని కావునా విత్తనాలను కూడా రైతులకు అందుబాటులో వుంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయని రావునా రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా వాళ్లకు అవసరమైన విత్తనాలతో పాటు పచ్చిరొట్ట పైరుకు సంబందించిన విత్తనాలను అందుబాటులో వుంచి రైతులకు అందించాలన్నారు. జిల్లాలో అవసరమైన విత్తనాల వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది నుండి తీసుకుని వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయానికి పంపించి వాటిని తెప్పించే విధంగా చూడాలన్నారు. రైతులకు బాభదాయకమైన అంతర్‌పంటలను శాస్త్రవేత్తల ద్వారా సిఫార్స్ చేయాలన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో వున్నటువంటి శిక్షణా కేంద్రాలకు కూడా పంపించి ఎప్పటికప్పుడు కొత్త అంశాలను క్షేత్రస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేరుశనగ ప్రధాన పంటగా సాగవుతుందని కావునా వేరుశనగ పంటకు సంబంధించి కొత్త రకాలను రైతులకు అందుబాటులో వుంచి ఆ రకాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. అలాగే కొత్త రకాలకు సంబంధించి ఎటువంటి అంశాలను వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట మరియు కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం నుండి వచ్చినటువంటి శాస్త్రవే త్తలతో అడిగి తెలుసుకోవడం జరిగింది. కె-6 రకంతో పాటు గుజరాత్ సంబంధించిన గిరినార్ 4,5 వంటి రకాలు కూడా మంచి దిగుబడి వస్తుందని కావు నా వాటిని కూడా సాగుచేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వేరుశనగ పంటలో యాజమాన్యం పద్దతులపై శాస్త్రవేత్తలతో చర్చించారు. జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ జిల్లాలో వేరుశనగ విత్తన పంపిణీకి సంబంధించిన అంశాలను, అంతర్ పంట విత్తనాలు కేటాయింపులు, పచ్చిరొట్ట పైర్లకు సంబంధించినటువంటి విత్తనాల పంపిణీ సంబంధించి వివరాలు తెలియచేశారు. అలాగే జిల్లాలో వేరుశనగ సాగుకు సంబంధించిన అంశాలను కూడా వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ పరిశోధన స్థానం రేకులకుంట, కదిరి శాస్త్రవేత్తలు, డివిజన్ స్థాయి సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల స్థాయి వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతిభద్రతలపై ఎస్పీ ఆరా..!



పి.వెంగన్నపల్లి గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ గౌతమిశాలి



వీరాపురంలో శాంతిభద్రతల పరిస్థితిని ఆరా తీస్తున్న ఎస్పీ

**తాడిపత్రి, జూన్7, ప్రభాతవార్త**

తాడిపత్రి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ఎస్పీ గౌతమి శాలి ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామస్థులను విచారిం చారు. తాడిపత్రి రూరల్ మండలం వీరాపురంలోనూ, యాడికి మండలం వెంగన్నపల్లిలోనూ ఆమె పర్యటించి స్థానికులతో ముచ్చ టించారు. ఎలాంటి ఘర్షణ వాతావరణానికి ఏ ఒక్క రూ అవకాశం ఇవ్వకండని, శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా ఎవరు ప్రవర్తించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తక్షణమే స్పంది ంచి నివారణ చర్యలు చేపట్టేలా తమ పోలీసు యంత్రాంగం సిద్ధం గా ఉంటుందని ఆమె అన్నారు. పి.వెంగన్నపల్లిలో ఎన్నికల ఫలితాలు వెలువ డిన రోజు తెదేపా నాయకులు తమ ఇంటి వద్దకు వచ్చి బాణాసంచా కాల్చ డమే గాకుండా, తమ కుటుంబ సభ్యునిపై భౌతికదాడికి దిగారని ఓ మహిళ ఎస్పీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్పీ స్థానిక పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, సదరు మహిళను అనంతపురానికి వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మీరు అనంత పురానికి రాలేని పక్షంలో తామే వాహనం పంపుతామని ఎస్పీ సదరు మహి ళతో పేర్కొనడం గమనార్హం. తాడిపత్రి మండలంలోని వీరాపురాన్ని సందర్శి ంచిన ఎస్పీ అక్కడి పోలీసు సిబ్బందికి, అధికారులకు పలు సూచన లు చేశా రు. ఈ కార్యక్రమాల్లో ఎస్పీ వెంట డీఎస్పీ జనార్ధన్ నాయుడు, సీఐలు లక్ష్మికాంత్‌రెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు ఉన్నారు.

# విజయవాడలో బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- నారా లోకేష్‌తోపాటు పలువురు నాయకుల్ని కలిసిన దగ్గుపాటి - దగ్గుపాటిని అభినందించిన నాయకులు





టిడిపి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృశ్యాలు

**అనంతపురం అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం విజయవాడలో బిజీ బిజీగా గడిపారు. మంగళగిరి ఎ మ్మెల్యే యువ నేత నారా లోకేష్‌తోపాటు పలు వురు సీనియర్ నాయకుల్ని దగ్గుపాటి కలిశారు.

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మ ంగళగిరి ఎమ్మెల్యే నారాలోకేష్‌ని విజయవాడలోని చంద్రబాబునాయుడు నివాసంలో కలిసి శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం అర్బన్‌లో స్వల్ప వ్యవధిలోనే భారీ మెజార్టీతో విజయవాడ సాధించడంపై లోకేష్ దగ్గుపాటిని నారాలోకేష్ అభినందించారు. ఎన్నికల్లో చాలా బాగా పని చేశారని ఆయన కితాబిచ్చారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాల గురించి దగ్గుపాటి వివరించారు. ఆ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ని కలిశారు. విజయవాడలోని పయ్యావుల కేశవ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం అర్బన్‌లో మంచి విజయవం సాధజంచారని అభినందించారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రని, ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ కోవెలమూడి నాని (రవీంద్ర)ని కూడా దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. విజయవాడలోని వారి కార్యాలయాలలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దగ్గుపాటి కూడా మంచి విజయం నాయకులు సాధించావని అభినందించారు. ఎన్నికల్లో మీరంతా ఎంతో సహకారం అందించారని, దగ్గుపాటి వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులని కలిసిన వారిలో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌తో అనంతపురం నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మినారాయణ, టిడిపి నాయకుడు గంగారామ్ తదితరులు ఉన్నారు.

02ATP07_02ATP07.qxd 08-06-2024 AM 12:31 Page 1



## మెజారిటీ సాధించిన అమిలినేనిని ప్రశంసించిన చంద్రబాబునాయుడు

కళ్యాణదుర్గం, జూన్ 7 ప్రభాతవార్త


చంద్రబాబును కలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం శాసనసభ్యుడుగా మంచి మెజారిటీతో విజయం సాధించిన అమిలినేని సురేంద్రబాబును టిడిపి అధినేత, కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న చంద్రబాబు నాయుడును అమిలినేని తన కుటుంభ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. సురేంద్ర బాబుతో పాటు అయన కుమారుడు యశ్వంత్,టిడిపి నాయకులు రాజగోపాల్ చంద్రబాబునాయుడును కలుసుకుని దుశ్శాలువలతో చంద్ర బాబు నాయుడును సన్మానించారు.

## వైసీపీ కార్యకర్తపై టిడిపి శ్రేణులు దాడి

**- కార్యకర్తను పరామర్శించిన సమన్వయకర్త తలారి రంగయ్య**


దాడిలో గాయపడిన కార్యకర్తను పరామర్శిస్తున్న తలారి రంగయ్య

కంబదూరు, జూన్ 7 ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త నరసింహులుపై గురువారం టిడిపి శ్రేణులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు దాడిలో గాయపడిన వ్యక్తిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆసుపత్రికి వెళ్లి టిడిపి శ్రేణులు దాడిలో తీవ్రంగా గాయపడిన కార్యకర్తను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం కవ్వింపు చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదన్నారు. గెలిచి మూడు రోజులు అవ్వకముందే రాష్ట్రంలో టిడిపి అరాచకాలు చేస్తోందన్నారు. ప్రజలంతా కూడా గమనిస్తున్నారని రంగయ్య అన్నారు. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన తీసుకోవాలని కోరారు. కార్యకర్తలకు వైసీపీ ఎప్పుడు అండగా ఉంటుందని మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ. అంబేద్కర్, చత్రపతి శివాజీ విగ్రహాలను తొలగించ రాదు

**- ఎస్సీ, ఎస్టీ, జేఏసి మండల అధ్యక్షులు డాబా రమేష్**

కంబదూరు, జూన్ 7 ప్రభాతవార్త


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పార్లమెంట్ భవనంలోని మహనీయుల వవిగ్రహాలను సుందరీకరణ పేరుతో తొలగించడం మంచిది కాదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ మండల అధ్యక్షులు డాబా రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కంబదూరు మండల కేంద్రం లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు పార్లమెంట్ ఆవరణంలోని స్వతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ బిఆర్.అంబేద్కర్ విరోచిత పోరాటయోధుడు చత్రపతి శివాజీ తదితరుల విగ్రహాలను తొలగించి వేరు ప్రాంతాల్లో పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాబా రమేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్ భవన్ గ్రంథాలయం సమీపంలోని లాన్‌లో ఇప్పటికే గిరిజన బిర్సా, మహారాజ ప్రతాప్ లాంటి ఎందరో విగ్రహాలు ఉన్నాయని వాటి పక్కనే ఉన్న మహాత్మా గాంధీ బిఆర్.అంబేద్కర్ చత్రపతి శివాజీ విగ్రహాలను మా త్రమే మార్చాలనుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికే విపక్షాలు సైతం వ్యతిరేకించడం సంతోషకరమన్నారు. గతంలో ఢిల్లీలో సంత్ రవి గురుదాస్ మందిరాన్ని కూలగొట్టారని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేసి మందిరాన్ని నెలకొల్పే విధంగా పోరాటాలు చేశారన్నారు. మహాత్మాగాంధీ, బిఆర్.అంబేద్కర్ చత్రపతి శివాజీ విగ్రహాలను పూర్వ స్థానంలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. కూరాకులపల్లి గోపాల్, వంటరెడ్డిపల్లి నాగరాజు, కృష్ణమూర్తి, తిమ్మరాయుడు, నాగభూషణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క రిజిస్టర్ పక్కాగా ఉండాలి

**- తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలో కలెక్టర్**

బెలుగుప్ప, జూన్ 7 ప్రభాతవార్త

తహశీల్దారు కార్యాలయంలో ప్రతి ఒక్క రిజిస్టర్ పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం బెలుగుప్ప మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తహశీల్దారు కార్యాలయంలో మండల రిజిస్టర్ అన్ని సక్రమంగా మెయింటెన్ చేయాలన్నారు. ఈరోజు విధులకు గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తహశీల్దారు కార్యాలయాలను తనిఖీ చేయడం జరుగుతోందని, ఇప్పటికే మూడు తహశీల్దారు కార్యాలయాలను తనిఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాణి సుస్మిత, డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్‌పీరా, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగమయ్యను పరామర్శించిన కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం జూన్ 07 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన హరిజన లింగమయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న కళ్యాణదుర్గం తెలుగుదేశం యంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు గాయపడ్డ వ్యక్తికి అర్థికసాయం రూ10 వేలు బ్రహ్మసముద్రం మండల తెదేపా కన్వీనర్ శ్రీరాములు చేతులుమీదుగా అందించిన అనంతరం శ్రీరాములు గాయపడ్డ వ్యక్తిని పరామర్శించి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగావుంటుందని తెలిపారు.


ప్రమాదంలో గామపడిన వ్యక్తిని పరామర్శిస్తున్న దృశ్యం

## అప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ


నేషనల్‌హైవే ఉన్నతాధికారితో గుండుమల ఎంఎస్‌రాజు

మడకశిర జూన్ 07 ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే గెలిచి మూడు రోజులు కూడా పూర్తీ కాలేదు మడకశిర తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎ ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు అప్పుడే మడకశిర అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు అంటే వీరికి ఎంత జవాబుదారీతనం ఉందో ప్రజలు గుర్తించాలి. శుక్రవారం విజయవాడలోని నేషనల్ హైవే ఉన్నతాధికారితో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యే ఎంఎస్.రాజులు మాట్లాడి వెనుకబడిన ప్రాంతమైన మడకశిర పట్టణంలోని వ్రజపాళ్యం నుంచి అంబేద్కర్ సర్కిల్ మీదుగా మధుగిరి రోడ్డు వెటర్నరీ కాలేజ్ వరకు రోడ్డు నిర్మాణం కోసం రూపాయలు 15కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని చరవాణి ద్వారా ప్రభాతవార్తకు సమాచారం అందించారు. ప్రమాణస్వీకారం కూడా కాకమునుపే నుండే మడకశిర అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి మరియు మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజుల కృషి హర్షనీయమని మడకశిర ప్రజలు విశ్వసిస్తున్నారు.

## ఉచిత గుండె వైద్యశిభిరానికి విశేష స్పందన

గోరంట్ల జూన్ 07 ప్రభాతవార్త


వైద్య శిభిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

గోరంట్ల మండల పరిధిలోని ఉన్న గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీమారెమ్మ దేవి ఆలయంలో ఉచిత గుండె వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం శ్రీ మారెమ్మదేవి ట్రస్ట్ చైర్మెన్ దేవిరాజుస్వామి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అనంతపురం కిమ్స్‌సవేరా హస్పిటల్ సిబ్బంది పర్యవేక్షణలో ఉచిత గుండె వైద్యశిభిరం ఏర్పాటు చేశారు.ఆసుపత్రి జనరల్ మేనేజర్ ప్రభాకర్ శ్రీమారెమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమీటీ తరపున దేవిరాజు స్వామి శాలువా పూలమాలలతో ప్రభాకర్‌ని సన్మానించారు.ఈ ఉచిత గుండె వైద్యశిభిరంలో దాదాపు 100మందికి పరీక్షలు నిర్వహించారు.అందులో మెరుగైన వైద్యం కోసం ఉచితంగా కిమ్స్ సవేరా ఆసుపత్రికి 10 మందిని రెఫర్ చేశారు.ఈ ఉచిత గుండె వైద్య శిభిరంకు వచ్చిన వారికి పులేరు గ్రామానికి చెందిన రాజు,మంజుల, విశ్వనాథ్,నాగవేణి, యశొదమ్మ, సూర్య నారాయణ, రామాంజినమ్మ.వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహిత్ రెడ్డి,ఓబులేష్, ఏకాంధ్, నాగరాజు, సవేరా సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదుకోవాలని అడగడమే ఆలస్యం.. ముందుకొస్తున్న బద్దేనాయక్

శెట్టూరు, జూన్ 7 ప్రభాతవార్త


ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

కష్టం వచ్చి ఆదుకోవాలని అడగడమే ఆలస్యం.. నేనున్నానంటూ ముందుకొచ్చే గొప్ప సేవకుడు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ అని పలువురు కొనియాడారు. ఇందులో భాగంగానే కళ్యాణదుర్గం మండలం గరుడాపురం గ్రామానికి చెందిన నాగార్జున, భాగ్యమ్మ దంపతులు ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. నాగార్జునకి ఒకే కాలుకు 3 సార్లు యాక్సిడెంట్ కావడంతో నడవలేని స్థితిలో ఉన్నారు. అతని భార్య భాగ్యమ్మకు కిడ్నీ ఇన్ఫెక్షన్ కావడంతో ఆపరేషన్ చేసి క్నిడీ తీసివేశారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు, దంపతులు ఇద్దరు మంచానికే పపరిమితం కావడం చాలా కష్టంగా ఉందని బాధజతులు తెలిపారు. వచ్చే పెన్షన్ మందులకే సరిపోతుందని ఇంట్లో గడవడం కష్టంగా ఉందని గ్రామ యువకుల ద్వారా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ 15,000, ట్రస్ట్ కార్యదర్శి హరీష్ 5000, మొత్తం 20వేలు నగదును 9వేల రూపాయల బియ్యం, కిరాణ్యా సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ సురేష్, కార్యదర్శి హరీష్, ట్రెజరర్ అబ్దుల్ వాహబ్ సభ్యులు లోకేష్ తిప్పేస్వామి, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి వేడుకలు

అగళి, జూన్ 7 ప్రభాతవార్త



రత్నగిరి గ్రామంలో వెలిసిన పురాతన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి వేడుకలు, పూజలు శు క్రవారం రోజు ప్రత్యేకంగా జరిగాయి. వేకువ జామునుంచే దేవిని వివిధ రకాల పూలతో, నిమ్మకాలతో అలంకరించారు. రెండు నెలల క్రితం ప్రారంభించిన కొల్హాపురం మహాలక్ష్మి జాతర వేడుకలకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి నేటికీ వందలాది మంది వచ్చి దేవి పూజల్లో పాల్గొంటున్నారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ మండలి వారు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## టిడిపల్లి రిజర్వాయర్ సమగ్ర పరిశీలన

**- జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్**

బెలుగుప్ప, జూన్ 7 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సమగ్రంగా పరిశీలించారు. శుక్రవారం జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ సిస్టంలోని అంతర్భాగమైన జీడిపల్లి రిజర్వాయర్‌ను కళ్యాణదుర్గం ఆర్డిఓ రాణి సుష్మిత, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశీ నాయక్ తదితరులతో కలిసి రిజర్వా యర్‌ను పరిశీలించి పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రిజర్వాయర్ బండ్‌పై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. రిజర్వాయర్ కోసం భూములు, ఇళ్ల కోల్పోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వన్‌టైం సెటిల్‌మెంట్ కింద మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరగగా, వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ శ్రీనివాస్‌నాయక్, డిఈలు వెంకటేశ్వర్లు, విశ్వనాథ్‌రెడ్డి, జెఈ కలందర్, ఏఈఈలు నాగస్వాతి, షఫ్రుద్దీన్, ఎంపిడిఓ సుబ్బరాజు, డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు, అడల్ట్ బిసిజి పై అవగాహన


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది.

సత్యసాయిజిల్లా (వైద్యం) జూన్ 07 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిధిలోని కప్పల బండ సబ్‌సెంటర్ నందు శుక్రవారం మలేరయా వ్యతిరేక మాసోత్సవాలు అడల్ట్ బిసిజి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగతత శుభ్రత పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని పేర్కొన్నారు.అంతేకాకుండా డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలని అవగాహన కలిస్తూ దోమ పుట్టకూడదు,దోమ కుగ్గకూడదు చిన్నదోమ పెనుప్రమాదం దోమతెరలు వాడండి నీటి నిల్వలు దోమకు ఆవాసాలు అని తెలిపారు.వాటి నిర్మూలించుటకు దోమతెరలు వాడడం వేపాకు పొగ దోమలకుసెగ అని తెలియజేశారు.మలేరియా,డెంగులకు దూరంగా ఉండాలని అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ గురించి వారికి వివరించారు.ఈ వ్యాక్సిన్ వలన క్షయ వ్యాధి రాదని వ్యాధి ఎవరికి సోకుతుందో తెలియపరిచారు.ఐదు సంవత్సరాలలో టిడి వచ్చి తగ్గిపోయిన వాళ్ళు 60 సంవత్సరాలు నిండిన వాళ్ళు పొగ త్రాగే వారు,షుగర్ వ్యాధి ఉన్నవాళ్ళు బిఎంఐ 18 కన్నా తక్కువ ఉండేవారు టిబి రొగులతో సిన్నిహిత సంబంధాలు కలవారు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేసుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్,ఎస్‌యుఒ రమణయ్య,సూపర్వైజర్ వెంకటరమణ.ఎంఎల్‌హెచ్‌పి అపర్ణ ఆరోగ్య కార్యకర్త ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ సమ్మర్ క్యాంప్‌లు


బహుమతులు ప్రదానం చేసిన చిన్నారులతో గ్రాంధాలయ సిబ్బంది

కొత్తచెరువు జూన్ 07 ప్రభాతవార్త

గత ఇరువైనాలుగు రోజులుగా కొత్తచెరువు గ్రంథాలయంలో అధికారి జయరాం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ కార్యక్రమం శుక్రవారంతో ముగిశారు.ఈ నేపథ్యంలో వివిధ పోటీల్లో గెలుపొందిన క్యాంపులో అత్యుత్తమ ప్రతిభ కనజరిచిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ హరినాథ్ చౌదరి చేతుల మీదుగా బహుమతులు ప్రధానము చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు,రైటర్దయం పిడిఒ మహమ్మద్,కిష్టప్ప, శంకరప్ప,రామాచారి,శ్రీరాములు,మునీర్,నరసింహులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్యహత్య


ఆత్మహత్య చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి

పుట్టపర్తి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త

నారాయణపురం రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు హిందూపురం రైల్వే పోలిసులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ముందు ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు.ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి వయసు సూమారు 30 సంవత్సరాలు కలిగి ఉంటాడని,నీలం రంగు ప్యాంట్ సిమెంట్ కలరన టీ షర్టు,నల్లటి షూష్ ధరించి ఉన్నాడని తెలిపారు.అతని వ్యక్తి గత వివరాలు తెలియలేదని ఎరికైన గుర్తించినట్లు ఐతే హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ మోబైల్ ఫోన్ నెంబర్ 08556 220697, 9441238182, 944627641 కి తెలిపి దర్యాప్తునకు సహకరించాలని పోలీసులు తెలిపారు.అనంతరం మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ


అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రజిత

గోరంట్ల జూన్ 07 ప్రభాతవార్త

గోరంట్ల మండల పరిధిలో గల గంగాదేవిపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం సూపర్వైజర్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీ సమయంలో కేంద్రంలో పిల్లలు ఎవరూ హాజరు కాలేదని కేంద్రంలో కార్యకర్త ఆయా మాత్రమే ఉండటంతో లబ్దిదారులను పిలిచింది.విచారించగా తమ పిల్లలను సరిగా చూసుకొరని విధులకు సరిగా హజరుకారని పౌష్టికాహారం సరిగా పంపిణీ చేయడం లేదని తెలయజేశారు.వారు ఇరువురిని మందలించి కేంద్రంలో ఉన్న పౌష్టికాహారాన్ని సూసర్వైజర్ రజిత లబ్దిదారులకు పంపిణి చేశారు.ఇకపై ఎలాంటి తప్పిదాలు జరుకుండా విధులను నిర్వర్థించాలని మద్యహ్న భోజనం మోనో ప్రకారం వండాలని పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఎలాంటి అవకతవకలు జరిగినా క్రమశిక్షణా చర్యలకు పైఅధకారిణికి సిఫార్సు చేస్తానని తెలియజేశారు.పాత స్టాక్ నిల్వ ఉంచుకున్నందుకు మరియు పౌష్టికాహర పంపిణీ లో మరియు విధులు నిర్వహణలో అలసత్వం వహించినందుకు అంగన్వాడి కార్యకర్త,ఆయా ఇద్దరికి మెమో జారి చేస్తున్నట్లు తెలియజేశారు.

## పఠనాశక్తిని పెంచుకోవాలి

**- గ్రంథాలయ అధికారి బొజ్జేనాయక్**

అగళి, జూన్ 7 ప్రభాతవార్త

పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో అగళి గ్రంథాలయంలో 15-5-2024 తేదీ నుంచి ఈనెల 7వ తేది వరకు వేసవి శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. శుక్రవారం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ అధికారి హాజరై విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు పాఠకులు గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయం అంటే విజ్ఞాన బాండాగారమని ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి పోవడం అలవాటు చేసుకోవాలన్నారు.

## బిజెపికి మంత్రి పదవులు కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

పుట్టపర్తి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త

రాష్ట్రంలో గెలుపొందిన ఎంపిలకు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కేటాయించాలని పుట్టపర్తి బిజెపి నాయకులు కోరారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అత్యధిక సీట్లతో మూడోసారి అధికారం చేపట్టడంతో పాటు దేశ ప్రధానమంత్రిగా ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర క్యాబినెట్ లో రాజమండ్రి పార్లమెంట్ ఎంపి పురందేశ్వరిని రాష్ట్ర క్యాబినెట్‌లో ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్‌ని మంత్రి వర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు.సందర్భంగా బుక్కపట్నం గ్రామంలో చౌడేశ్వరీ దేవాలయంలో రాష్ట్ర కల్లుగీత కార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్,బుక్కపట్నం పుట్టపర్తి రూరల్ పట్టణ అధ్యక్షులు చన్నప్ప భాస్కర్ రెడ్డి సోకె రామాంజినేయులు,మహిళా నాయకురాలు భాగ్యమ్మ,మైనారిటీ నాయకులు రఫి,రాఘవేంద్ర,మురళి,సుభాను,మోగేంద్ర,శివ చంద్రమోహన్ రెడ్డి, రామాంజినేయులు,మూర్తి లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- కారు బోల్తా...పెనుకొండ డియస్పీకి గాయాలు**



బోల్తాపడ్డా కారు ప్రమాదంలో గాయపడ్డా డియస్పీ

పెనుకొండ జూన్07 ప్రభాతవార్త

పెనుకొండ డియస్పీ ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడి గాయాల పాలైన సంఘటన శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో శుక్రవారం చోటు చేసుకుంది. పెనుకొండ ఎస్సై రాజేష్ అందించిన వివరాల మేరకు డియస్పీ బాజీజాన్‌సైదా సోమందేపల్లి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసి పెనుకొండకు తిరుగు ప్రయాణమయ్యారు. మార్గం మధ్యలో పులేకమ్మ దేవాలయం వద్దకు రాగానే ద్విచక్రవాహనం అడ్డురావడంతో తప్పించబోయి కారు అదుపు తప్పి జాతీయ రహదారి పక్కనే ఉన్న గుంతల్లో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డియస్పీకి స్వల్ప గాయాలైయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మధు చాతీ దగ్గర ఎముక విరిగింది, హోంగార్డు జబి స్వల్పంగా గాయపడ్డారు.విషయం తెలుసుకున్న ఎస్సై రాజేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు.గాయపడ్డ డియస్పీ,కానిస్టేబుల్, హోంగార్డులను పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తృటిలో పెను ప్రమాదం నుంచి డియస్పీ తప్పించుకున్నారు.

## మంత్రి వర్గంలో సవితకు చోటివ్వాలి


మాట్లాడుతున్న రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

పెనుకొండ జూన్ 07 ప్రభాతవార్త

పెనుకొండ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన కురుబ సవితకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని రాష్ట్ర కురుబసంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ఆర్థికంగా దెబ్బతీసి సమస్యలు సృష్టించిందని వారు వాపోయారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన పార్టీ కార్యకర్తల కోసం సవిత పాటు పడిందన్నారు. పేదలకు ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసి రూ.5 లకే కడుపు నిండా అన్నం పెట్టిన అన్నపూర్ణ అని కొనియాడారు. రాయల సీమ జిల్లాల్లో ఒకే ఒక బీసీ మహిళ అని, సామాజిక సమీకరణల్లో సైతం కురుబ సామాజిక వర్గానికి చెందిన మహిళ అని వారు వివరించారు. చంద్రబాబు నాయుడు సవితకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కురుబ సంఘం నాయకులు రామాంజినేయులు, గడ్డం రామాకిష్ణ, మాజీ సర్పంచ్ ప్రసాద్,నాగరాజు, రామకృష్ణ,హరి, వెంకటేష్, చిన్న పోతన్న, నంజప్ప, రమణమ్మ, గోపాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో మందకృష్ణ మాదిగ ముచ్చట్లు..!

**-విజయవాడలోని చంద్రబాబు నివాసంవద్ద కలుసుకున్న ఇరువురు నేతలు**


విజయవాడలోని చంద్రబాబు నివాసంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

ఉరవకొండ, జూన్ 7 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను శుక్రవారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మదిగ కలిసారు. విజయవాడలోని కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి నివాసానికి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలవడానికి ఉదయం మందకృష్ణ మాదిగ తన అనుచరవర్గంతో రాగా అక్కడే ఉన్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కృష్ణ అంటూ ఆప్యాయంగా పలుకరించగా ఇరువురా నేతలు ఆలింగనం చేసుకొని కాసేపు ముచ్చటించారు. ఎన్నో సార్లు కలవాలని అనుకున్నా కుదరలేదని ఇప్పుడిలా కలుసుకున్నామని ఒకరినొకరు కాసేపు ముచ్చటించుకున్నారు.

03ATP07_03ATP07.qxd 08-06-2024 AM 12:20 Page 1



## ఎమ్మెల్యే కందికుంటకు అభినందనలు తెలిపిన హారీష్ స్కూల్స్ బృందం

కదిరి, జూన్ 7 ప్రభాతవార్త

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో హారీష్ స్కూల్స్ అడ్వైజర్, మానసధార సేవా సంస్థ వ్యవస్థాపకులు యం.యస్.ప్రశాంత్, కరస్పాండెంట్ యం.యస్. కీరణ్‌లు శుక్రవారం ఎమ్మెల్యే కందికుంటను ఎమ్మెల్యే నివాసంలో కలిసి పూలమాలలు వేసి, పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కదిరి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సామాజిక సేవలు అందించినందుకు గాను ప్రజలు ఆయన్ను గెలిపించా రన్నారు. భవిష్యత్తులో కందికుంట మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కందికుంట సేవలను గుర్తించి మంత్రి పదవి ఇస్తే కదిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కందికుంటను సన్మానిస్తున్న ప్రశాంత్

## కులాచారాలను కాపాడుకుందాం
### - సమరసత సేవా ఫౌండేషన్

ఓబుళదేవరచెరువు, జూన్ 7, ప్రభాతవార్త : కులదైవాన్ని పూజి ద్దాం, కుల గురువులను గౌరవి ద్దాం, తోటివారిని ఆదరిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడ దా మని సమరసత సేవా ఫౌండే షన్ డివిజన్ ధర్మప్రచారఖ్ గోరం ట్ల లక్ష్మీనారాయణ పిలుపుని చ్చా రు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆభయాం జనేయస్వామి ఆలయంలో మండల, గ్రామ స్థాయి సంయోజక్ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశంలో ప్రతి కులానికి ఓ ఉదాత్తమైన చరిత్ర, సామాజిక ధార్మిక ప్రయో జనం, సమున్నత స్థానం ఉందని, ప్రతి కులంలోనూ సామాజిక, ఆధ్యాత్మిక జాగృతి కోసం కృషి చేసిన ఆదర్శ పురుషులు, మానవతా మూర్తులు ఎందరో ఉన్నా రన్నారు. నవ భారత నిర్మాణంలోనూ అన్ని కులాల వారి సమాన ప్రాతిని ధ్యం, సమిష్టి కృషి ఉందన్నారు. వారందరని సమ్మరిం చుకుంటూ వారి ఆయశయాలను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో మండల సంయోజ క్ ప్రముఖ్ నీలకంఠారెడ్డి, విజయసింహారెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ నరసింహులు, మండల మహిళా కన్వీనర్ కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న తరిమెల టిడిపి నాయకులు



101 టెంకాయలన ు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్న దృశ్యం

.శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త

బండారు శ్రావణిశ్రీ గెలుపు కొరకు 101 టెంకాయలు కొడతా మని మొక్కు చెప్పిన తరిమెల తేదేపా నాయకులు శుక్రవారం తమ మొక్కు చెల్లించుకున్నారు. మండల పరిధిలోని తరిమెల గ్రామంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో బండారదు శ్రావణిశ్రీ విజయం సాధించారని గ్రామ పెద్దలు పెద్దమ్మ దేవాలయంలో మొ క్కుకున్నామని ఆమె గెలిచిన సందర్భంగా పెద్ద ఎత్తున తేదేపా కార్యకర్తలు వెళ్లి 101 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామిలన్నీ నెరవేర్చుతాం రాచానపల్లి టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్, జూన్07ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినేత సిఎం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలం దర్కిఇ ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే పరిటాల సునీత తప్పక నెరవే ర్చ డం జరుగుతుందని రాచా నపల్లి పంచాయితీ టిడిపి నాయకులు తెలియ జేశారు. శుక్రవారం వారు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గల వైసిపి సంబందించి ప్లెక్సీలు, బోర్డులు, కవపత్రాలు శుభ్రం చేయించి టిడిపికి సంబందించి సమా గ్రిని ఏర్పాటు చేసి గ్రామ పంచాయితీ కార్యాలయంను వారి ఆదినంలోకి తీసుకుని పంచాయితీ కార్యాలయంనకు వివిధ పనులపై వచ్చే ప్రజలందరికి అందుబా టులో ఉండి వారి పనులను ఎప్పటికి అప్పుడు చేసి సకాలంలో ప్రజలను తిరిగి పంపాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. అనంతరం కార్యాల యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పంచాయితీ కార్యాలయం వద్ద సమావేశం అయిన టిడిపి నాయకులు

## 10న కొండకమర్ల, 11న ఓడిసి వారపుసంత బహిరంగ వేలం

ఓబుళదేవరచెరువు, జూన్ 7, ప్రభాతవార్త : మడలంలోని కొండకమర్ల, మండల కేంద్రం ఓడిసిలో వారపుసంత గేటు వసూల్లు చేపట్టేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వరలక్ష్మి, ఈఓఆర్‌డి రాజశేఖర్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కొండక మర్లలో, 11న ఉదయం ఓడిసిలో ప్రజల సమక్షంలో వారపుసంత, గేటు వసూళ్లకు బహిరంగ వేలం వేయనున్నట్లు తెలియచేశారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఆరగంట ముందుగా ధరావత్తు రుసం రూ 50 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. పంచాయితీ పరిధిలో నివాసం ఉన్న వారు మాత్రమే ఇందుకు అర్హులు అన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్స్‌తో సమావేశం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో 15 ఆదర్శ పాఠశాలల ప్రన్సిపాల్స్ తో శుక్రవారం కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పాఠశాలలు పున: ప్రారంభం అగుచున్నందున పాఠశాల అడ్మిషన్స్ పూర్తి చేసుకుని, అన్ని సీట్లను భర్తీ అగునట్లు చూసుకోవాలని, పాఠశాల పరిసరాలను శుభ్రంగా చేసుకోవాలని, క్లాసులు ప్రారంభించుటకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. సమావేశమునకు జిల్లా విద్యాశాఖాధికారి అనంతపురం వారు ఉప విద్యాశాఖాధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ హాజరు కావడం జరిగింది.

## సబ్సిడిపై కందులు పంపిణీ
### - మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త

మండల వ్యవసాయ శాఖలో సబ్సిడిపై కందులు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సబ్సిడి కందులు నాలుగు కేజీల పాకెట్ 392 రూపాయలు, కంది సాగు చేయు రైతులు సోమవారం నుంచి వారి కందులను రైతు భరోసా కేంద్రాలలో మన వ్యవసాయ సిబ్బందిని సంప్రదిం చాలని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 2,020 మంది రైతులకు 2వేల క్వింటాళ్ల కె6రకం, 70 క్వింటాళ్ల లేపాక్షి రకం 79 మంది రైతులకు సబ్సిడిపై విత్తన వేరుశనక్కాయలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.



ఏఓ అన్వేష్ కుమార్

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

యల్లనూరు, జూన్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఇందులో భాగంగా గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయుడు మురళి, రంగప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం నిల్వ వున్న దేవాలయాలని విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాలయానికి వెళ్లి అక్కడ వున్న పుస్తకాలు చదివి జ్ఞానం సంపాదించుకోవాలన్నారు. ఉన్నతంగా ఎదగడానికి పుస్తకాలు తోడ్పడతాయన్నారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, క్యారమ్‌బోర్డ్స్, చెస్, రన్నింగ్, లుడో, మ్యూజికల్ చైర్స్, తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన గురుదేవ, ప్రణీత్, పెద్దరాయుడు, భావన, తదితర విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు మురళి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారులను సన్మానించిన నాయకులు

అమరాపురం, జూన్ 7 ప్రభాతవార్త

అమరాపురం కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులను అమరాపురం మండల టిడిపి కన్వీనర్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామ ప్ప, టిడిపి నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ తదిత రులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రాంత రైతులకు బ్యాంకు సౌకర్యాలను విరివిగా అందించిన బ్యాంకు మనేజర్ ప్రహ్లాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఫీల్డ్ ఆఫీసర్ రోహిత్‌లు తమిళనాడు రాష్ట్రానికి బదిలీపై వెళుతుండడంతో నాయకులు వారిని ఘనంగా సన్మానించారు.



బ్యాంకు అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

చిలమత్తూరు, జూన్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గత నెల 15 నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. ఇందులో భాగంగా గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయులు అతావుల్లా, ఉపాధి జెఇ శ్రీనివాసులు, డ్రాయింగ్ మాస్టర్ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం నిల్వ వున్న దేవాలయాలని విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాలయానికి వెళ్లి అక్కడ వుండే విజ్ఞానాన్ని సముపార్జించుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. పిల్లలు అభివృద్ధి చెందాలంటే పుస్తకపఠనం చాలా అవసరమన్నారు. పుస్తక పఠనం వల్ల పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందని వారు తెలియచేశారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరాల్లో నిర్వహించిన కథలు చెప్పడం, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున, గ్రంథాలయ సిబ్బంది శివ, గంగాధర్, తంజుల్, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిని తెలుగుతమ్ముళ్ల సంబరాలు

చిలమత్తూరు, జూన్ 7 ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ ముగియడంతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందోత్సాహల్లో మునిగితేలారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపొంద డడంతో బస్టాండ్ ఆవరణలో వున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి జై ఎన్‌టిఆర్, జై టిడిపి, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మెయిన్ రోడ్డు అంతటా కార్యకర్తల కేకలు, ఈలలతో సందడి వాతావరణం నెలకొంది. అదేవిధంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంతోషంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సంబరాల్లో టిడిపి నాయకులు

## ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు

గుత్తి, జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక పౌరశాఖ గ్రంథాలయంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారి అవగాహన నిమిత్తం ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చిత్రలేఖనం, వకృత్వం, చదరంగం, తదితర విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామాంజినేయులు, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి సుబ్బన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు

గుంతకల్లు, జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక బిటి పక్కీరప్ప భవనంలో శుక్రవారం కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు చంద్ర రాజేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజినేయులు, నాయకులు కుళ్లాయప్ప, ఈశ్వరయ్య, మురళి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

## తెలుగుదేశం పార్టీ నాయకులకు ఘన సన్మానం

లేపాక్షి, జూన్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ సాధించడంతో మండల కేంద్రమైన లేపాక్షిలో ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో మండల టిడిపి కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కువార్, సూర్యప్రకాష్, వేచ్చం రవీంద్రనాథ్, వేచ్చం సుబ్బుప్ప, ప్రభాకర్‌రెడ్డి, చిన్నఓబన్న, బుల్లెట్ రవి, జనసేన కన్వీనర్ బాలాజీ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలతోనే ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపారన్నారు. టిడిపి పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిల్‌కుమార్, గోవిందు, మారేష్, జయరాం, చిన్ననరసింహప్పా, ఆదినారాయణ, అరుణ, తిప్పన్న, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి మండల అధ్యక్షులు ఎం.నరసింహమూర్తి ఆధ్వర్యంలో లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జయప్పకు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

## వైవిఆర్ మీసం తీయించుకుంటావా..మమ్ములను తీపీయమంటావా
### - ఏఎంసి చైర్మన్ గుమ్మనూరు నారాయణ

గుత్తి, జూన్ 7 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తాను మీసం తీయించుకుంటానని ప్రగల్భాలు పలికిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తాను తీయించు కుంటారా లేని పక్షంలో 50 వేల రూపాయల నజరానా ఇచ్చి నాయిబ్రా హ్మణుని పంపి తీయించమంటారా అంటూ ఆలూరు మార్కెట్ యార్డుచైర్మన్, తెలుగుదేశం పార్టీ గుత్తి ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ సవాల్ విసిరారు. స్థానిక ఆర్అండ్‌బిలో శుక్రవారం కార్యకర్తల అభినందన సభలో పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి వారి తండ్రి ఎల్లారెడ్డి భీమిరెడ్డికి రాజకీయ భిక్షను ఎన్‌టిఆర్ ప్రసాదించారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పార్టీ పట్ల విశ్వాసం లేకుండా పరు షపదజాలంతో వ్యాఖ్యలు చేయడం వెంకటరామిరెడ్డికి తగదన్నారు. మీ కుటుంబానికే చెందిన బాలనాగిరెడ్డి మంత్రాలయం ఎమ్మెల్యేగా రెండు మార్లు కొనసాగారన్న విషయాన్ని గుర్తు చేశారు. మీపై తమ అధినేత చంద్రబాబునాయుడు పోటీ చేయాల్సి న ఆవశ్యకత లేదని తన సోదరుడే మీ మెజా ర్టీని కాదని గెలుపొందారన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు గుత్తి మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని గతంలో చంద్రబాబు అమలు చేసిన 0.6 టిఎంసిల హంద్రీ నీవా జలాలను చెరువుకు తరలిస్తామన్నారు. తమ అధినే తతో మా ట్లాడి ఎమ్మెల్యే దా ్వరా 175 కోట్లతో మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారు. తమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృత జ్ఞతలు తెలుపుతూ సమ స్యల పరి ష్కారానికి కృషి చేస్తామని ఆ యన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ కన్వీనర్ బద్రివలి, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్ నాయుడు, జక్కలచెరు వు ఎంపిటిసి నారాయణ స్వామి, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దిల్‌కా శీనా, నాయకులు రవితేజ నారాయణస్వామి, న్యాయవాది సోమశే ఖర్, టౌన్‌బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జి లాన్, సుధాకర్, రామకృష్ణ, కొత్తపేట రాము, కొత్త సంప త్‌కుమార్, కేశవనాయుడు, కుళ్లాయి చౌదరి, ఎస్‌ఎం బాష, శ్రీనివాసచౌదరి, చిన్నరెడ్డియాదవ్, శ్రీకాంత్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



గుమ్మనూరు నారాయణ మాట్లాడుతున్న దృశ్యం

## లేపాక్షి పిహెచ్‌సిలో గర్భవతులకు శాశ్వత అన్నదాన కార్యక్రమం
### - లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, జూన్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య పరీక్షలకు హాజరయ్యే గర్భవతులు, బాలింతలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యపరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులు, బాలింతలకు శాశ్వతంగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలియచేశారు. అనంతరం రామానందన్ స్వయంగా గర్భవతలు, బాలింతలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమ ంలో వైద్యసిబ్బంది, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయదుర్గంకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాక...

రాయదుర్గం, జూన్ 07 ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓట్ల లెక్కింపు అనంతరం భారీ మెజార్టీతో గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యే హోదాలో నేడు(శనివారం) ఉదయం రాయదుర్గంకు రానున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గం సరిహద్దులో ఉన్న వేపరాళ్ల క్రాస్ నుండి భారీ ఎత్తున స్వాగతం ఫలుకనున్నారు. ఈ సందర్భంగా అక్కడి నుండి రాయదుర్గం పట్టణంలోని ఆర్అండ్ బి అతిథిగృహం నుండి లక్ష్మీబజార్ మీదుగా పాతబస్టాండ్, వినాయకసర్కిల్, బళ్లారి రోడ్డు నుండి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. అనంతరం టిడిపి కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో శుభాకాంక్షలు అందుకుంటున్నారు. అనంతరం సాయంకాలం హీరేహాళ్ మండలం ప్రసిద్ధి చెందిన మురడి ఆంజినేయస్వామిని దర్శించుకోనున్నారు.



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

## తుంగభద్రకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో....

రాయదుర్గం, జూన్ 07 ప్రభాతవార్త:

ఆంధ్ర, కర్ణాటక జీవనాడి అయిన కర్ణాటక రాష్ట్రంలోని హోసపేట వద్ద ఉన్న అంతరాష్ట్ర జలాషయం తుంగభద్ర డ్యాంకు కర్ణాటకలోని కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యాంలో ఇన్‌ఫ్లో పెరుగుతున్నట్లు హెచ్చెల్సీ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కణేకల్లు, బొమ్మనహాళ్,డి.హీరేహాళ్, ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రాంతాల్లో ఆయకట్టు క్రింద ఉన్న రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గురువారం ఉదయం 1500 క్యూసెక్కులు ఉన్న ఇన్‌ఫ్లో శుక్రవారం ఉదయానికి 2,300క్యూసెక్కులకు పెరిగిందని ప్రస్తుతం డ్యాంలో ఉన్న నీటి నిలువ 4క్యూసెక్కులకు చేరినట్లు అధికారులు తెలియజేశారు. కర్ణాటక రిజార్వయర్ ఎగువ ప్రాంతాల్లో ఇప్పుడే వర్షాలు పడుతుండటంతో మరితగా తుంగభద్రకు నీరు చేరే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కాలవ ఘన స్వాగతంకు తరలిరండి

గుమ్మఘట్ట, జూన్ 07 ప్రభాతవార్త:

నేడు(శనివారం) రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంకు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం ఫలకడానికి మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలువ సన్నన్న శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం తొలిసారిగా రాయదుర్గంకు విచ్చేస్తున్న కాలవకు ప్రతి ఒక్కరూ గుండ్లపల్లి క్రాస్ వద్దకు చేరుకుని ఘన స్వాగతం తెలియజేయాలని, అందరూ భారీ ఎత్తున చేరి రావాలని విజ్ఞప్తి చేశారు. కావున మండల నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, కమిటి సభ్యులు, తాజా మాజీ సర్పంచులు, క్లస్టర్ మరియు యూనిట్, బిఎల్ఎలు, సాధికార సారథులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ప్రతి ఒక్కరు హాజరై ఘన స్వాగతం తెలలియజేయడానికి కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆర్టిసి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

ధర్మవరం రూరల్, జూన్ 7 ప్రభాతవార్త

కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు శుక్రవారం ధర్మవరం డిపోను తనిఖీ చేయడం జరిగింది. డిపో ఆవరణంలో తనిఖీలో భాగంగా గ్యారేజ్ ట్రాఫిక్ కార్గోను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో డిపో పరిసరాలను శు భ్రంగా ఉంచుకుంటూ గ్యారేజీ కార్మికులు బస్ కండిషన్‌లో క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఆయన తెలిపారు. గతంలో ఏపిలో కార్గో ధర్మవరం డిపో ప్రథమ స్థానంలో నిలిచిందని అంతకు మిన్నంగా కార్గో సేవలు ప్రజలకు అందించి డిపో అభివృద్ధితోపాటు సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. సభ అనంతరం విధి నిర్వహనలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను ప్రశంసా పత్రాలు అందించడంజరిగింది. ఈ క్రమంలో భాగంగా డిపో ఆవరణలో పర్యవరణ సంరక్షణ గుర్తు చేస్తూ ఆయన మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని తెలియజేశారు. ఈ క్రమంలోఓ డిపో రీజనల్ మేనేజర్ మధుసూధన్, ధర్మవరం డిపో మేనేజర్ సత్యనారాయణ రావు, ఆర్టిసి సిబ్బంది యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండన్న జయంతి వేడుకలు

రామగిరి, జూన్ 7 ప్రభాతవార్త

రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత తండ్రి ధర్మవరంపు కొండన్న జయంతి వేడుకలు శుక్రవారం వెంకటాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కొండన్న భార్య సరస్వతమ్మ తనకుమారులు ధర్మవరం బాలాజీ, మురళీ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి కొండన్న ఘాట్ వద్దకు వెళ్లి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపికి, ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిటాల సిద్దార్థ జన్మదిన వేడుకలు పరిటాల సునీతమ్మ కుమారుడు పరిటాల సిద్దార్థ జన్మదిన వేడుకలను కొండన్న భార్య సరస్వతమ్మ, కుమారులు ధర్మవరపు బాలాజీ, మురళీ అభిమానుల మధ్యలో కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. పరిటాల సిద్దార్థ ఆయుఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా బిజెపి శ్రేణుల సంబరాలు

ధర్మవరం రూరల్, జూన్ 7 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ గెలుపొందడంతో పట్టణంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో బిజెపి నియోజకవర్గ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ వైఎసిపికి ఓటు ద్వారా తగిన బుద్ది చెప్పడం జరిగిందని, సత్యకుమార్ నాయకత్వంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అత్యధిక మెజార్టీతో సత్యకుమార్ యాదవ్‌ను గెలపించడం పట్ల అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు చంద్ర, చేనేత సెల్ రాష్ట్ర సభ్యులుగూండా పుల్లయ్య, యువమోర్చ జిల్లా కార్యదర్శి కార్తిక్, పుట్లూరు నరసింహులు, గట్టు నాగరాజు, నబిరసూల్, ధర్మవరం రూరల్, తాడిమర్రి మండల అధ్యక్షులు భక్తవత్సల, పోతులయ్య, చంద్రమౌళి, శంకర చంద్రశేఖర్, పాల్తూరి నాగభూషణ, గంజిరాజు, చింతా మంజునాథ్, రాజకుమార్, నాగేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోసి సంబరాలు చేసుకుంటున్న బిజెపి నేతలు

## అందరూ సంయమనం పాటించండి
### - అనవసరంగా ఆవేశాలు, భావేద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించకండి - ఎస్సై వెంకటేశ్వర్లు

చెన్నేకొత్తపల్లి, జూన్ 7 ప్రభాతవార్త

ఎన్నికలు వెలువడిన అనంత పరిణామాలలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వర్గాల మధ్య విభేదాలు, హింసాత్మక ఘటనలు, పత్రికల్లోనూ, ఎలక్ట్రానిక్ మీడియాలోను అందరూ చూసి ఉంటారు, కానీ అలాంటి వాటికి ప్రజలందరూ దూరంగా ఉండాలని, అందరూ సమయమనం పాటించాలని అనవసర ఆవేశాలతో భావోద్వేగాలతో హింసలు చెలరేగే విధంగా ప్రవర్తించకూడదని, ఎస్సై వెంకటేశ్వర్లు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా గతంలో తమను ఎవరో అణచి వేశారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దన్నారు. ఎక్కడివారినో, వేరే ప్రాంతం వారినో చూసి మన ప్రాంతంలో లేని కొత్త అనాగరిక చర్యలను కొత్త పోకడలను తెచిచ అనవసరంగా వర్గాలను మధ్య చిచ్చు రేగే విధంగా చేయకూడదన్నారు. మండలంలో శాంతియుత వాతావరణానికి భంగం కలగనీయవద్దని ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయని, చట్టపరిధిలో ఉన్న పరిష్కార మార్గాలను అనుసరించాలన్నారు. కోపతాపాలకు పోయి హింసా ప్రవృత్తికి పాల్పడవద్దన్నారు. చట్ట పరిధిలో అందరూ సమానమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రౌడీ ఇజం, దౌర్జన్యం వంటివి ఎవరు చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతంలో తమ మాటల ద్వారా చర్యల ద్వారా అవసరమైన అలజడి సృష్టించినట్లైతే, అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే జిల్లా ప్రజలు అందరూ పోలీస్ వారికి సహకరించాల్సిందిగా తెలియజేశారు.



మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

## రామగిరి మండలం సుద్దుకుంటపల్లి తాండాలో చేసుకున్నది గెలుపు సంబరాలే.. - ఎన్నికల నేపథ్యంలో వేట కొడవళ్లతో వీరంగం సృష్టించడం అసత్యప్రచారమే.. ఎన్నికల నిబంధన ప్రకారం కేసు నమోదు.. - జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

రామగిరి, జూన్ 7 ప్రభాతవార్త

రామగిరి మ ండలం సుద్దుకుంటపల్లి తండాలో వేట కొడవళ్లు పట్టుకొని వీరంగం సృష్టిస్తున్నారంటూ ఓ న్యూస్ ఛానెల్‌లో వచ్చిన కథనంలో ఎటువంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. దీనిపై పోలీసు శాఖ వెంటనే విచారణ చేపట్టిందన్నారు. రామగిరి మండలం సుద్దగుంటపల్లి తాండా గ్రామంలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఈ నెల 4 తేదిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఫలితాల అనంతరం తమ పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో శుద్ద కుంటపల్లి తాండ గ్రామంలో ఆ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు, ఆనందలో సంబరాలు చేసుకున్నారే తప్ప, ఎవ్వరిని భయభ్రాంతులకు గురి చేయలేదన్నారు. ఈ సందర్భంగా పొట్టేలును కోసుకునే సందర్బంలో మచ్చు కత్తులు పట్టుకున్నారు. అంతే తప్ప వీరంగం సృష్టించే ఉద్దేశం లేదని పోలీసుల విచారణలో తేలిందని ఎస్పీ వెల్లడించారు. దానిని వక్రీకరించి ప్రత్యర్థులను బెదిరించడానికి, గ్రామంలో భయానక వాతావరణం సృష్టించడానికి వేట కొడవళ్లతో వీరంగం చేశారని ఓ న్యూస్ ఛానెల్‌లో వచ్చిన ప్రచారంపై వెంటనే విచారణ చేపట్టాలని ఎస్పీ రామగిరి పోలీసులను ఆదేశించారు. విచారణ జరిపిన పోలీసులు కేవలం తమ పార్టీ అభ్యర్థి గెలవడంతో సుద్దుకుంటపల్లి తండాలో ఆ పార్టీకి చెందిన కొందరుకార్యకర్తలు కలిసి సంబరాలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఓ న్యూస్ ఛానెల్, సోషల్ మీడియాలో ప్రసారమైనది పూర్తిగా అవాస్తవమని ఎస్పీ స్పష్టం చేశారు. ఆరోజు జరిగిన సంబరాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనల మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని జిల్లా ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు అన్ని భద్రత చర్యలు చేపట్టామని ఎస్పీ తెలియజేశారు.

## రైతులు సేంద్రీయ ఎరువులతోనే వాడకంతో అధిక దిగుబడి లభిస్తుంది - వ్యవసాయ అధికారి ముస్తఫా

ధర్మవరం రూరల్, జూన్ 7 ప్రభాతవార్త

.రైతులు సేంద్రీయ ఎరువులతోనే పంటలు పండించుకుంటే అధిక దిగుబడి లభిస్తుందని వ్యవసాయ అధికారి ముస్తఫా పేరొ ్కన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నెల నుంచి మండల పరిధిలోని 16 రైతు భరోసా కేంద్రాలలో అవసరమైన రైతులకు 3,300 క్వింటాల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలలో కందులు కూడా లభ్యమవుతున్నాయని, ప్రత్యామ్నాయ పంటగా ఈ కందులను వేసుకోవచ్చు అని తెలిపారు. రసాయనిక ఎరువులను తగినంతగా మాత్రమే పంటకు వాడుకోవాలని తెలిపారు. గత సంవత్సరంలో మండలములో 12,000 ఎకరాల విస్తీర్ణంలో వేరుశనగ పంటలను వేయడం జరిగిందని, సకాలంలో వర్షాలు రాకపోవడం వలన రైతులకు పంట దిగుబడి ఆశించినంతగా రాలేకపోవడం నష్టాలపాలు కావడం జరిగిందని తెలిపారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యను శాశ్వత పరిష్కారం చేస్తాం.. - ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్, జూన్ 7 ప్రభాతవార్త

కొత్తపేట వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. వర్షాల కారణంగా బ్రిడ్జి కిందకు నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఢిల్లీ పర్యటనలో ఉన్న తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై ఢిల్లీలో సంబంధిత శాఖ అధికారులతోనూ, రైల్వేశాఖ అధికారులతోనూ మాట్లాడానని త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ప్రస్తుతానికి అక్కడ చేరిన నీటిని తొలగించి శుభ్రం చేయాల్సిందిగా ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించానని ప్రజలు ఈ విషయం ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# హాస్టల్స్ రీఓపెన్‌ను ఒక పండుగలా నిర్వహించండి

## ప్రతి హాస్టల్‌లో వంద శాతం అడ్మిషన్లు భర్తీ చేయండి - గ్రామాలకు వెళ్ళి వసతులు, పథకాలపై ప్రచారం చేయాలి - లోకల్ విద్యార్థులను అడ్మిషన్లు ఇవ్వకూడదు - ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లకు జేడీ మదుసూధన్ రావు ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

ఈనెల 12న హాస్టల్స్ రీఓపెన్‌ను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రతి హాస్టల్‌కు మంజూరైన వంద అడ్మిషన్లను వంద శాతం భర్తీ చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడీ యస్.మదుసూధన్‌రావు ఆదేశించారు. శుక్రవారం నగరంలో పెన్నార్ భవన్‌లోని సమావేశ హాల్‌లో జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ...నూతన విద్యా సంవత్సరంలో ప్రతి హాస్టల్‌కు మంజూరైన వంద అడ్మిషన్లను భర్తీ చేయడానికి వార్డెన్లు గ్రామాల్లోకి వెళ్ళి ప్రతి పదో తరగతి విద్యార్థి మంచి మార్కులతో పాస్ అవుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, పథకాలపై బాగా ప్రచారం నిర్వహించాలన్నారు. లోకల్ విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా తెలియజేశారు. వేల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో అడ్మిషన్లు భర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు వస్తున్నాయని, అందువలన విద్యార్థులు వచ్చేలోపే హాస్టల్స్‌లో అన్ని పరిశీలించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌కు ఒక పీహెచ్‌సిని అటాచ్ చేస్తామన్నారు. హాస్టల్స్ చుట్టు ప్రక్కల శుభ్రంగా ఉంచేందుకు పంచాయితీ వారి సహాయం తీసుకోవాలన్నారు. విద్యార్థులు హాస్టల్స్‌కు వచ్చేటప్పుడు పండుగ వాతావరణం కల్పించాలన్నారు. ప్రతి హాస్టల్‌లో పాస్ అయిన పదో తరగతి విద్యార్థుల వివరాలు ప్రచురించాలన్నారు. వార్డెన్లు, సిబ్బంది క్రమం తప్పకుండా సమయానికి విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఏదైనా రిపోర్టు అడిగితే వెంటనే స్పందించాలన్నారు. ఏఎస్‌డబ్ల్యూవోలు వార్డెన్లతో ప్రతి నెల సమావేశం నిర్వహించి వాటి వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించాలన్నారు. మెనూ చార్టులలో సిఎం, కలెక్టర్ ఫోటోలు తొలగించి ప్రస్తుత సిఎం, కలెక్టర్ ఫోటోలు ఏర్పాటు చేయాలన్నారు. జూలై 1 నుంచి ట్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని, 9వ తరగతి, పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇక నుంచి సీబీఈఎస్ సిలబస్‌తో పదో తరగతి పరీక్షలు జరుగుతాయని, ఆ విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. హాస్టల్స్ మరుమత్తులు కోసం జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపిస్తే మంచి మనసుతో స్పందించారని, అవసరమయ్యే మరుమత్తులను పరిశీలించడానికి జెడ్పీ సీఈవో హాస్టల్స్‌కు వస్తుందని, కావాల్సిన మరుమత్తులను క్షుణంగా చూపించాలన్నారు. ప్రతి వార్డెన్ జూన్ 1 నుంచి హాస్టల్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే ప్రతి వార్డెన్ హాస్టల్ ప్రొఫైల్‌ను తయారు చేసుకోవాలన్నారు.



వార్డెన్లతో మాట్లాడుతున్న జేడీ యస్.మదుసూధన్‌రావు

గత ఏడాది పామిడి హాస్టల్లో పది మంది లోపే పిల్లలు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సారి కనీసం 50 అడ్మిషన్లు చేయాలని వార్డెన్ ఆదినారాయణను ఆదేశించారు. అలాగే ఉరవకొండ ఎస్సీ ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణ కూడా గత ఏడాది చాలా తక్కువ అడ్మిషన్లు చేశారని, అందులో ఎక్కువ మంది లోకల్ విద్యార్థులున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సారి లోకల్ విద్యార్థులు కాకుండా నాన్ లోకల్ విద్యార్థులతో వంద శాతం అడ్మిషన్లు భర్తీ చేయాలని ఆదేశించారు. అనంతపురం ఎస్సీ ప్రీ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ వార్డెన్ నాగార్జునరెడ్డి జిల్లా కేంద్రంలో గత ఏడాది 40 అడ్మిషన్లు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సారి అడ్మిషన్లు తగ్గితే మిమ్మల్ని మరొక చోటకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. నిబంధనల ప్రకారంగానే అడ్మిషన్లను వంద శాతం భర్తీ చేయాలని ఆదేశించారు. వార్డెన్లకు ఏమైనా సమస్యలుంటే చెప్పాలని జేడీ కోరగా...ప్రస్తుత ధరలతో మెనూను అమలు చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని, హాస్టల్స్‌లో లైట్లు, ఫ్యాన్లు, స్టవ్‌లు, కుక్కర్లు, మిక్సీలు, రిజిస్టర్లు కావాలని, గత కొన్ని నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్ ఉన్నాయని, వార్డెన్లకు గ్రేడ్-1 పదోన్నతులు పెండింగ్ ఉన్నాయని, ఎస్ఆర్‌లలో సక్రమంగా ఎంట్రీలు వేయడం లేదని, బడ్జెట్‌లో మెడికల్‌కి సంబంధించి అదనంగా బడ్జెట్ ఇవ్వాలని, ఎన్నికల్లో పనిచేసిన వార్డెన్లకు ఈఎల్ ఇప్పించాలని బికెఎస్ ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రామునాయక్ జేడీని కోరారు. ఇందుకు జేడీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవోలు రామ్మోహన్, రాధిక, పక్కీరప్ప, వార్డెన్లు, జిల్లా కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ విజయం చారిత్రాత్మకం

## - టిడిపి, జనసేన, బిజెపి శ్రేణుల సమిష్టి కృషితో గుమ్మనూరు జయరాం విజయం - గుమ్మనూరు జయరాం విజయానికి కృషి చేసిన శ్రేణులకు జనసేనపార్టీ నేత ధనుంజయ కృతజ్ఞతలు

పామిడి, జూన్ 07 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం చారిత్రాత్మకం అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో గుంతకల్లు ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం విజయానికి కృషి చేసిన జనసేన, టిడిపి, బిజెపి పార్టీల శ్రేణులకు జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం విప్లవాత్మక మార్పుకు చిహ్నంగా నిలిచిందన్నారు. ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణుల సమిష్టి కృషితోనే గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం విజయం సాధించటం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 12న చంద్రన్న రాజ్యం ఆవిర్భవిస్తుందని ఇక ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఒకవైపు అభివృద్ధి పనులు మరోవైపు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించే విజనరీ నాయకులు చంద్రబాబు పవన్‌కళ్యాన్ అని వీరిరువురూ దేశ రాజకీయాల్లోనూ నిర్ణయాత్మకంగా మారటం శుభపరిణాం అన్నారు. టిడిపి లో చేరిన వెంటనే గుంతకల్లు టికెట్‌ను సాధించిన గుమ్మనూరు జయరాం అటు వైసీపీ విమర్శలు ఇటు సొంత పార్టీ వారి సహాయ నిరాకరణ ఇలా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని చురగొని ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణుల కృషితో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ఆపార్టీ అధినేత చంద్రబాబు వద్ద తన నమ్మకాన్ని నిలుపుకున్నాడన్నారు. పామిడి మండలంలో గుమ్మనూరు జయరాం తనయుడు యువ నాయకుడు గుమ్మనూర ఈశ్వర్ కూటమి పార్టీల శ్రేణులను సమన్వయం చేసుకుంటూనే యువతలో మంచి పట్టును సాధించిన ఆయన భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. గెలుపు మరింత బాధ్యతను పెంచుతుందని అందువల్ల నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని ధనుంజయ వెల్లడించారు. అనంతరం జై పవన్‌కళ్యాన్, జై నరేంద్రమోదీ, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు అంజినాయక్, జనసేనపార్టీ నాయకులు జగదీష్, వేణుగోపాల్, లాలుస్వామి, రాము, మురళీ, ఓబులేసు, షేక్షావలి, శ్రీనివాసులు, రోషన్‌జమీర్, ఖాజా వలి, సల్మాన్, సిద్దరాజు, నభీరసూల్, పవన్, రమేష్, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.



కక్ కట్ చేస్తున్న జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ.

# కలెక్టర్‌కి అభినందనలు తెల్పిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోఓ సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కి అభినందనలు తెలియజేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం చేసినట్లు ఏపిఎస్ఇఎ, ఆపస్, ఎస్ఎల్‌టిఏ, డిటిడబ్ల్యూఏ సంఘాల నాయకులు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో లేని విధంగా ఈ ఎన్నికల్లో సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఏర్పడిన ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసారని, ఎన్నికలను సిబ్బంది అధికారులు స్నేహపూరిత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించేలా కలెక్టర్ చొరవ చూపినందుకు ధన్యవాదు తెలిపారు. ఇందుకు సహకరించిన వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎర్రిస్వామి, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఎస్ఎల్‌టిఏ జిల్లా అధ్యక్షులు వై.ఆదిశేషయ్య, డిటిడబ్ల్యూఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాగరాజు, జోషికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు అభినందనలు తెలియజేస్తున్న దృశ్యం

## కమర్షియల్ బిల్డింగ్‌లో నడుస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### - ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (పిఎస్ఎఫ్ఐ)

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

ప్రోగ్రెసి స్టూడెంట్స్ యూనియన్ (పిఎస్‌యు) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ఐఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతపురం నగరంలో ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐఓకి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.అబ్దుల్ ఆలం, పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ.. అనంతపురంజిల్లా వ్యాప్తంగా అక్రమంగా వివిధ కోర్సులు పేరుతో ఎస్ 120, ఎన్ 60, సూపర్ చైనా, మెడికల్ ఐసీ, స్పార్క్, ఐఐటి ఫౌండేషన్ అనే పేరుతో లక్షలకు పైగా వసూలు చేస్తూ అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కార్పోరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఆర్ఐఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## డిఇఓ, డివైఇఓ అక్రమ పదోన్నతులపై సమీక్ష చేయాలి

### - ప్రస్తుత ప్రకటించిన డిఈఓ పదోన్నతలు జాబితా అస్తవ్యస్తం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

గతంలో ఇచ్చిన డిఇఓ, డివైఇఓ అక్రమ పదోన్నతులపై సమీక్ష చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కరణం హరి కృష్ణ మాగంటి శ్రీనివాసరావులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రకటించిన డిఇఓ పదోన్నతుల జాబితా అస్తవ్యస్తం అని తెలిపారు. సర్వీస్ రూల్స్ లేకుండా ఏ విధంగా పదోన్నతులు చేపడతారని ప్రశ్నించారు. రాజ్యాంగ ఉల్లంఘనకు, చట్టఉల్లంఘనకు, న్యాయ ఉల్లంఘనకు గత 30 సంవత్సరాలుగా పాల్పడుతూ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ధర్మాసనం చెప్పిన విధంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పదోన్నతులు కల్పించాలని స్పష్టం చేసినప్పటికీ ఇప్పటివరకు ఆ విధమైన ప్రయత్నం జరగలేదని స్పష్టం చేశారు. కేవలం బోధనేతర ఉద్యోగులకు మాత్రమే పదోన్నతులు కల్పిస్తూ వస్తున్నారని, 9 పాయింట్ సైకిల్‌ను ఆది నుంచి తుంగలో తొక్కారని విమర్శించారు.

## ముగిసిన వేసవి గ్రంథాలయ శిక్షణ శిబిరం

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త

గత నెల 15 తేది నుంచి 7వ తేది శుక్రవారం నిర్వహించిన గ్రంథాలయ వేసవి శిక్షణ శిభిరం ముగిసినట్లు శింగనమల గ్రంథాలయ అధికారి జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యారులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎఎస్ఐ చిదంబరప్ప, గ్రామ ఉపసర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, రిటైర్డ్ ఆర్టిసి ఉద్యోగి యోగేశ్వర్‌లు ముగింపు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పఠనాశక్తిని పెంచుకోవాలని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం వేసవి శిక్షణ శిభిరంలో పాల్గొన్న 30 మంది విద్యార్థులకు గ్రంథాలయ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎఎస్ఐ చిదంబరప్ప

## ఎంపి అబికా లక్ష్మినారాయణకు శుభాకాంక్షలు తెలిపిన మాసుల్ చంద్రమోహన్

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్‌కు టిడిపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన అంబికా లక్ష్మినారాయణను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ పెద్ద నాగముని, బండమీదపల్లి చిన్నరాయుడు, రాజాబాబు, మాసుల్ ప్రకాష్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావడం ఇది తెలుగు ప్రజల విజయమని, శింగనమల ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ విజయం సాధించడం, ఎమ్మెల్యేగా, ఎంపిగా ఇద్దరం గెలవడం వల్ల నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా తోడ్పాటు అందిచడం సాధ్యమవుతుందని ఆయన వారికి తెలిపారు.



ఎంపి అంబికా లక్ష్మినారాయణకు పూల బొకేను అందిస్తున్న దృశ్యం

## సిండికేట్‌నగర్‌లో టిడిపి నాయకుల సంబరాలు

అనంతపురం రూరల్, జూన్ 07 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పరిటాల సునీత విజయం సాధించిన సందర్భంగా అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయితీలోని సిండికేట్ నగర్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలు ముందుగా గుడిలో పూజలు నిర్వహించి బాణసంచా పేల్చి ఆనందను వ్యక్తం చేస్తు విజయోత్సవ ర్యాలీ చేపట్టి అనంతరం యువ నాయకుడు పరిటాల సిద్దార్థ పుట్టిన రోజు సందర్బగా వారు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజక వర్గంలో పరిటాల సునీతకు ఓటమి దరిదాపులోకి రాదని పరిటాల సునీత ముచ్చటగా మూడోసారి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌రెడ్డిపై 23329 ఓట్ల తో రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం పరిటాల కుటుంబంతోనే సాధ్యమన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

# ఎస్కేయూలో వైఎస్ఆర్ విగ్రహం తొలగింపు

## - అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న టిడిపి నేతలు - అనంత వెంకటరామిరెడ్డి విమర్శ

అనంతపురం సిటీ, జూన్ 7 ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన దివంగతనేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని శుక్రవారం ఎస్కేయూ అధికారులు తొలగించడం అప్రజాస్వామికమని అనంతపురం అర్బన్ తాజా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్కేయూలో గతంలో ఏర్పాటు చేసిన దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహాన్ని టిడిపి కూటమి ఎన్నికల్లో విజయంసాధించి అధికారం కూడా చేపట్టకనే పాలక వర్గంపై ఒత్తిడి తీసుకొచ్చి తొలగించడం టిడిపి నేతల దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. దివంగతనేత వైఎస్ఆర్ ఫీజురీయెంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అదే విధంగా విద్యావ్యవస్థలో మహానేత వైఎస్ఆర్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల నేడు ఎందరో పేద విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. ఎస్కేయూ ప్రాంగణంలో పాలక మండలి ఆమోదంతో స్వచ్ఛందంగా వైఎస్ ఆర్ ద్వారా లబ్ది పొందిన వారు విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. అయితే ఎన్నికల కోడ్ ముగిసిన గంటల వ్యవధిలోనే టిడిపినేతలు పాలక మండలిపై ఒత్తిడి తీసుకొచ్చి వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించేలా పాలక మండలిలో ఆమోదం పొందారన్నారు. టిడిపి కూటమి బాధ్యతలు చేపట్టక ముందే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించడం దురదృష్టకరమన్నారు. జెఎన్‌టియు ప్రాంగణంలో గతంలో నిర్మించిన ఆడిటోరియంకు ఎన్టీఆర్ ఆడిటోరియంగా గత టిడిపి పాలనలో ఎన్టీఆర్ ఆడిటోరియంగా నామకరణం చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విగ్రహ్యాన్ని తొలగింవచడం కానీ, ఆడిటోరియం పేరును మార్చే ప్రయత్నాన్ని కానీ మా పాలకులు చేయలేదన్నారు. అందుకు భిన్నంగా టిడిపినేతలు వ్యవహరించి విద్యార్థుల గుండెల్లోన ఇలిచిన వైఎస్ ఆర్ విగ్రహ్యాన్ని ఎస్కేయూ ప్రాంగణం నుంచి తొలగించడం దురదృష్టకరమన్నారు. వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించగలరమే మోకానీ వైఎస్ఆర్ ద్వారా లబ్ధిపొందిన విద్యార్థుల గుండెల నుంచి మహానేత వైఎస్ఆర్‌ను దూరం చేయలేరన్నారు. ప్రజాస్వామ్య వాదులు దీనిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఎస్కేయూ ప్రాంగణంలో యాధాస్థానంలో దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కోర్టులను ఆశ్రయించి న్యాయ బద్దంగా తిరిగి అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



తొలగించిన వైఎస్ఆర్ విగ్రహం



తొలగించిన విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం

# ముగిసిన వేసవి శిక్షణ శిభిరం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ శిభిరం 24వ రోజుతో ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిథి ఎ.కల్యాణి, డా.వి.రజిత, సి.శ్రీనివాసరెడ్డి, రవికాంత్, రమణ సమాజ సేవకుడు వై.సూర్యనారాయణరెడ్డి, హెచ్ఎం సుంకర రమేష్ సమాజ సేవకులు పాల్గొన్నారు. అనంతరం వేసవి శిక్షణ తరగతులలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇందులో వక్తలు విద్యార్థులకు బయట డబ్బులు ఇచ్చివక అంశములో శిక్షణ తీసుకొనే బదులు అన్ని ఉచితంగా శిక్షణ ఇచ్చే జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చేర్చాలని కోరారు. పై కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రమ, సిబ్బంది సి.ఇంతియాజ్ అహ్మద్, కావేరి, బాషా, ఉజ్జినేశ్వరి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రమేస్ డ్యాన్స్ అకాడమి వారి ఆధ్వర్యంలో విద్యార్థులు నృత్యాలు చేశారు. 110 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ రోజు క్యాంపులో వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# టిడిపి అఖండ విజయం పట్ల అక్కదేవతలకు పూజలు

## - కేక్ కోసి సంబరాలు అనంతరం అన్నదానం

ఓబుళదేవరచెరువు, జూన్ 7, ప్రభాతవార్త : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి 164 స్థానాలు కైవసం చేసుకుని అఖండ విజయం సాధించినందుకు హైదరాబాదులో ఉంటున్న టిడిపి వీరాభిమాని మంజులారెడ్డి అక్కదేవతల ఆయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నల్లమాడ మండలం చెరువువాండ్లపల్లికి చెందిన మంజులారెడ్డి హైదరాబాదులో స్థిరపడ్డారు. ఎన్నికల ముందు పుట్టపర్తిలో పల్లె సింధూరెడ్డి విజయం సాధించి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మండలంలోని కొండకమర్ల పంచాయితీ పోలేవాండ్ల కొత్తపల్లిలో అక్కదేవతలకు మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి కేక్ కోసి అందరికి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విదాలా వెనకబడి పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుని భావించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అమ్మ వారిని మొక్కుకున్నానన్నారు. సుపరి పాలన అందించగల సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు అన్నారు. అంతే కాకుండా ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం తాను మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట నున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజి నేయులు, పోలేవాండ్ల కొత్తపల్లి గ్రామస్తులు పందిపోటు శంకర, వెంకటేష్, కేశవ, గంగాద్రి, మాజీ డీలర్ ఆనంద్, ఎస్సీ సెల్ నాయకులు తిరుపాలు, దారా వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.



సంబరాల్లో టిడిపి అభిమానులు

# ఈవిఎం ట్యాంపరింగ్ సాక్ష్యం ఇదిగో..

## - గణాంకాలతో వేణురెడ్డి వెల్లడి - దాడులు ఆపండి..ఇచ్చిన హామీలు నెరవేర్చండి

హిందూపురం, జూన్ 7 ప్రభాతవార్త

ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఈవిఎంల ట్యాంపరింగ్ జరిగిందని హిందూపురం పట్టణంలోని 28వ పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్లు ఇందుకు ఉదాహరణ అని వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేణురెడ్డితో పాటు మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి, బాలాజీమనోహర్ మాట్లాడారు. హిందూపురంలోని 28వ పోలింగ్ కేంద్రంలో వైసిపికి ఒక ఓటు, కాంగ్రెస్‌కు 474 ఓట్లు, టిడిపికి 95 ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఉన్న నలుగురు పోలింగ్ ఏజెంట్లు వేసిన ఓట్లను లెక్కించిన కూడా 5 ఓట్లు వస్తాయని, కాంగ్రెస్‌కు ఏమాత్రం పట్టులేని ఇక్కడ ఇన్ని ఓట్లు రావడం ఏంటని ప్రశ్నించారు. తమకు ఇక్కడ కనీసం ఐదు ఓట్లన్నా కనిపించాలి కదా అని ఎన్నికల అధికారులను అప్పుడే అడుగగా ఎక్కడో ఏదో మిస్టేక్ జరిగిందని దాటవేసే ప్రయత్నం చేశారన్నారు. 70, 30 శాతం పద్ధతిన ఎవరు ఓటు వేసినా 70 శాతం టిడిపి కూటమి, 30 శాతం వైసిపికి వచ్చేలా ఈవిఎం మెషిన్లు డిజైన్ చేసి వున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఈవిఎం ట్యాంపరింగ్ జరిగిందని చెప్పడానికి తన వద్ద సాక్ష్యం వుందని జరగలేదని చెప్పడానికి మీ వద్ద సాక్ష్యం ఏదైనా వుందా అని ఎన్నికల అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఏది ఏమైనా నిజంగా గెలిచి వుంటే ఎమ్మెల్యే బాలకృష్ణకు శుభాకాంక్షలు చెబుతున్నామని, మోసంతో గెలిచి వుంటే దేవుడే చూసుకుంటారన్నారు. కాగా ఎన్నికల్లో గెలిచిన నాలుగు రోజుల లోపే రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు, కార్యకర్తలపై టిడిపి వారు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, ఇప్పటికైనా వారు దాడులను ఆపకపోతే మా ప్రాణాలను అడ్డు వేసైనా కార్యకర్తలను రక్షించుకుంటామన్నారు. లేనిచో 2029లో వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని అప్పుడు ఖచ్చితంగా తగిన కౌంటర్లు వుంటాయని హెచ్చరిచారు. హిందూపురం ప్రాంతంలో ఎన్నికల వరకే నాయకులు రాజకీయాలు చేయడం జరుగుతుందని ఆ తరువాత స్నేహ వాతావరణంలో వుండడం సహజమన్నారు. చిలమత్తూరు మండలంలో నిన్నటి రోజు వైసిపి శ్రేణులపై టిడిపి దాడులు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే విషయంపై బాలకృష్ణ దృష్టి పెట్టి హిందూపురంలో క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పెట్టించాలని, ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మించాలని తదితర వాటిని నెరవేర్చాలని హితవు చెప్పారు. హిందూపురం జిల్లా కేంద్రం, మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏతో జట్టు కట్టిన టిడిపి ఏపికి ప్రత్యేకహోదా తీసుకొస్తే అందరూ సంతోషిస్తారన్నారు. ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి జనాన్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన టిడిపి హామీలను నెరవేర్చలేదని ఆరు నెలల్లోపే ప్రజల్లో తిరుగుబాటు వచ్చి మరలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కన్వీనర్లు రాము, మన్సూర్‌ఖాన్, నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపిపి రత్నమ్మ, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు లోకేష్, ఆర్‌కె ఖలీల్, శ్రీరామరెడ్డి, కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న నాయకులు

## సమస్యాత్మక గ్రామాలపై దృష్టిని కేంద్రీకరించండి

### - ఎన్నికల అనంతరం గ్రామాల్లో స్థితిగతులపై ఆరా - పామిడి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గౌతమిసాలి

పామిడి, జూన్ 07 ప్రభాతవార్త

సమస్యాత్మక గ్రామాలపై దృష్టిని కేంద్రీకరిస్తూ ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి శాంతిభద్రలను పరిరక్షించాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. జిల్లా ఎస్పీ గౌతమిసాలి శుక్రవారం పామిడి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం గ్రామాల్లో స్థితిగతులపై ఆరా తీస్తూ ప్యాక్షన్ గ్రామాలు ఉన్నాయా.. అల్లర్లు, గొడవలు జరుగుతున్నాయా.. అంటూ ఎస్ఐ రాజును అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రల సమస్య తలెత్తకుండా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, మెబైల్ పార్టీలు, పెట్రోలింగ్ బృందాలను గ్రామాల్లో క్రమం తప్పకుండా తిప్పాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల ప్రశాంతతకు భంగం వాటిళ్ళకుండా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు స్టేషన్ బయట ఎదురుగా వస్తున్న ఎస్ఐ రాజును ఇక్కడ ఎస్‌హెచ్ఓ మీరేనా అని జిల్లా ఎస్పీ గౌతమిసాలి అడుగగా కాదు మేడం సిఐ రాజశేఖర్‌రెడ్డి అని చెప్పటంతో మరి ఆయన లేరా అంటూ ఉన్నారా అనటంతో లేరు గుత్తి బందోబస్తుకు వెళ్ళారని తెలియజేశారు.

## విమలాశాంతి సాహిత్య పురస్కారం-2024 కోసం కలివితా సంపుటాలకు ఆహ్వానం

అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త బ్యూరో

విమలాశాంతి సాహిత్య పురస్కారం-2024 కోసం కలివితా సంపుటాలకు ఆహ్వానం పలుకుతున్నామని ప్రముఖ కవి శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక తెలుగు సాహిత్య లోకంలో ప్రతిష్టాత్మకమైన, సాహిత్య సృజనకారులందరికీ సుపరిచితమైన, విమలాశాంతి సాహిత్య పురస్కారాన్ని ఈ సంవత్సరం కవిత్వానికి ఇవ్వాలనుకున్నట్లు అందులో పేర్కొన్నారు. కావున విమలా స్మారక కవితా పురస్కారం-2024కోసం జాతీయ స్థాయిలో కవుల నుంచి 2022, 2023 సంవత్సరాలలో ప్రచురింపబడిన వచన కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నాం. శతకాలు, నానీలు, పద్యకావ్యాలు పోటీకి స్వీకరించబడవు, కవులు, తమ కవితా సంపుటాలు నాలుగేసి కాపీలను జులై 15వ తేదీ లోపల, ఉప్పరపాటి వెంకటేషులు 16-37-1, రాహుల్ నివాస్ ప్రశాంతి నగర్, అనంతపురం-515004అను చిరునామాకు పంపాలని కోరారు.

## తలపోటుపై నిర్లక్ష్యం వద్దు

### - కిమ్స్ సవేరా న్యూరో సర్జన్ అనిల్

అనంతపురం సిటీ, జూన్ 7 ప్రభాతవార్త

తలనొప్పిపై నిర్లక్ష్యం వద్దని క్రమం తప్పకుండా తలనొప్పి వస్తుంటే జాగ్రత్తలు పాటించకపోతే బ్రెయిన్ టూమర్ లక్షణంగారావచ్చునని కిమ్స్ సవేరా కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ అనిల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మెదడు కణితుల దినోత్సవం జూన్ 8న జరుపుకోనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. తలనొప్పి ఉన్న వారందరికీ ట్యూమర్ ఉన్నట్లు కాదని కానీ బ్రెయిన్ ట్యూమర్ ఉన్నవారికి మాత్రం కచ్చితంగా తీవ్ర తలనొప్పి వస్తూ ఉంటుందని దీనిని నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు. మన శరీరంలో ఎన్నో అవయవాలు ఉంటాయని, ప్రతి అవయం కూడా ఎన్నో కణాలతో నిర్మితమై ఉంటుందన్నారు. బ్రెయిన్ క్యాన్సర్‌ను బ్రెయిన్ ట్యూమర్‌గా అంటారని కణాలు మరింత వేగంగా పెరిగే కొద్ది కణాలు కూడా పెరుగుతాయని దీంతో బ్రెయిన్‌పనితీరు మారుతుందని సరైన చికిత్సలు లేకుంటే బ్రెయిన్ క్యాన్సర్‌ను బ్రెయిన్‌ట్యూమర్‌గా మారే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తలనొప్పి విషయంలో నిర్లక్ష్యం లేకుండా సరైన సమయంలో చికిత్స పొందితే బ్రెయిన్ ట్యూమర్‌కు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.



కిమ్స్ సవేరా న్యూరో సర్జన్ అనిల్